కోదాడ

కోదాడ - చిలుకూరు - మునగాల
నడిగూడెం - అనంతగిరి - మోతే

పీఏసీఎస్ చైర్మన్‌గా గన్నా పద్మావతి

చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన గన్నా పద్మావతి

చిలుకూరు, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : మండల కేంద్రంలోని చిలుకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం ఇన్చార్జిచైర్మన్ గా రామాపురం గ్రామానికి చెందిన వైస్ చైర్మన్ గన్నా పద్మావతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సంఘం చైర్మన్ అలసకాని జనార్దన్ వ్యక్తిగత పనుల నిమిత్తం రెండు నెలలు అమెరికా కు వెళ్లారు. దీంతో చైర్మన్ జనార్ధన్ ముందుగానే సంఘ సభ్యులతో అత్యవసర సమావేశం నిర్వహించి సభ్యులు తీర్మానంలో వైస్ చైర్మన్ పద్మావతికి ఇన్చార్జి చైర్మన్ గా తీర్మానం చేయడంతో డైరెక్టర్లు ఆమోదించారు. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో చిలువేరు లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు కస్తూరి సైదులు, కొడారు రాంబాబు, కొండా సోమయ్య,బెల్లంకొండ సైదులు రాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు

నడిగూడెం, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : నడిగూడెం మండల తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. సభ్యత్వ నమోదులో భాగంగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నడిగూడెం, కేజీబీవీ, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల, సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలు, వల్లాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలు, రత్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలలో సభ్యత్వ నమోదు పూర్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు, నడిగూడెం మండల శాఖ అధ్యక్షుడు మోతిలాల్ ,ఉపాధ్యాక్షుడు శ్రీధర్,ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు, సీనియర్ సభ్యులు ఎల్ ఎన్ చారి, వెంకటరెడ్డి, రామదాసు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన ముసుగులో రేవంత్ రెడ్డి సర్కార్ నియంత పాలన

అనంతగిరి, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : ప్రజాపాలన ముసుగులో రేవంత్ రెడ్డి సర్కార్ నియంత పాలన చేస్తుందని బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పై జరిగిన దాడికి నిరసనగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఆందోళన చేపట్టిన

బిఆర్ఎస్ పార్టీ నాయకులను,కార్యకర్తలను అర్ధరాత్రి ఇళ్ళలో నిద్రిస్తున్న వారిని ఎటు వంటి సమాచారం లేకుండా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించడం కాంగ్రెస్ పార్టీ చేతకాని పాలనకు పరాకాష్ట అన్నారు.అసలు మమ్ముల్ని ఎందుకు అరెస్టు చేస్తున్నారు అని పోలీసులను అడుగగా కొద్దిసేపు స్టేషన్ లో ఉంచి పంపిచేస్తామని రాత్రంతా స్టేషన్ లోనే నిర్బందించడం పట్ల మండల టిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని ఆయన అన్నారు.ఈ అక్రమ అరెస్టులు,నిర్బంధాలు బి ఆర్ ఎస్ పార్టీకి కొత్తేమి కాదని,నయవంచక దుర్మార్గపు కాంగ్రెస్ ప్రభుత్వం మమ్ములి ఎంత అణిచివేయాలని చూసినా దుర్మార్గాలను మోసాలను ప్రజా క్షేత్రంలో ఎండగడతామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుగులోతూ శ్రీనివాస్ నాయక్,ఉపాధ్యక్షులు మట్టపల్లి పుల్లయ్య గౌడ్, ఏండి అఫ్జల్,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భూక్యా బోస్,ప్రచారకార్యదర్శి ఎస్ డి సైదా,మండల నాయకులు,పందిరి వీరయ్య,ఐతనబోయిన వెంకటేశ్వర్లు,రామినేని పూర్ణచందరావు,మట్టపల్లి సైదులు,గరిడేపల్లి సైదులు,అజ్మీరా శ్రీను, కస్సు, పల్లపు శ్రీనివాస్, చిత్తలూరి సుధాకర్, లక్షనారాయణ,స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు మారేపల్లి చార్లేష్, ధనవంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాంతియుతంగా వినాయక నిమజ్జనాన్ని జరుపుకోవాలి

కోదాడఅర్బన్, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : కోదాడ అసెంబ్లీ పరిధిలోని కొలువుదీరిన గణనాధులను ఈనెల 16వ తేదీన 9వ రోజు కావడంతో అందరూ ఒకే రోజు గణేష్ ఉత్సవ విగ్రహాలను నిమజ్జనం చేయుటకు నిర్ణయించినట్లుగా శుక్రవారం కోదాడ అసెంబ్లీ గణేష్ ఉత్సవ కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. సాగర్ ఎడమ కాలువకు నీటి ప్రవాహం లేనందున కోదాడ పెద్ద చెరువులో నిమజ్జన ఏర్పాట్లు చేయడానికి, స్థానిక మున్సిపల్ అధికారులకు, పోలీసు అధికారులకు, సంబంధిత అధికారులకు కావాల్సిన వసతులు, నిమజ్జన ఏర్పాట్లు చేయాలని ఉత్సవ కమిటీ కోరనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ గౌరవ అధ్యక్షులు యాద రమేష్ అధ్యక్షులు కనగాల నారాయణ కన్వీనర్ బొలిశెట్టి కృష్ణయ్య ఆర్గనైజింగ్ సెక్రటరీ వంగవీటి శ్రీనివాసరావు గౌరవ సలహాదారులు నూనె సులోచన ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ రావు మొదలగువారు పాల్గొన్నారు.

చిలుకూరు, సెప్టెంబర్ 13 (ప్రభన్యూస్): మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతి యుతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని తహసీల్దార్ ఆర్ ధృవకుమార్ అన్నారు. శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో పోలీస్, రెవిన్యూ, మండల పరిషత్ శాఖా అధికారులతో గణేష్ నిమజ్జనంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నిమజ్జన స్థలాలను గుర్తించి అక్కడ అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భేతవోలు వీర్ల దేవుని చెరువు, చిలుకూరు కొత్తచెరువులో నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని కోరారు. ఆయా గ్రామాల స్పెషలాఫీసర్లు పంచాయతీ కార్యదర్శులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గిరిబాబు, డిప్యూటీ తాసిల్దార్ కరుణశ్రీ,ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, ఆర్ ఐలు సీతయ్య, శ్వేత, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : శాంతియుతంగా, పండగ వాతావరణాన్ని తలపించేలా వినాయక నిమజ్జనాన్ని జరుపుకోవాలనిగణేష్ విగ్రహాలను ఏర్పాటు చేసిన సందర్భంలో, గణేశ్

మాట్లాడుతున్న గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు

శోభయాత్ర, నిమజ్జనానికి సంబంధించిన పకడ్బందీ చర్యలను తీసుకున్నట్లు ఎమ్మార్వో హిమబిందు,ఎస్సై నవీన్ కుమార్ తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వినాయక మండపల నిర్వాహకులు కార్యవర్గ సభ్యులు యువకులు గ్రామ పెద్దలతోటి తాసిల్దార్ కార్యాలయం పోలీస్ వారి ఆధ్వర్యంలో సమావేశ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా వాగులు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్న నేపథ్యంలో, తగు జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సభ్యులకు సూచించారు.శోభాయాత్ర వెళ్ళే మార్గాల్లో పటిష్టమైన చర్యలు తీసుకుంటామని,డీజే లు, సౌండ్ సిస్టమ్ లు, బాణాసంచా కాల్చడం వంటి చర్యలకు అనుమతి ఇవ్వడం లేదని స్పష్టం చేశారు.యువకులు నిమజ్జనం సమయంలో సంయమనం పాటించి, పెద్దలు పిల్లలకు ఆదర్శంగా నిలవాలని కోరారు.చట్టాన్ని గౌరవించి,చట్టానికి అనుగుణంగా నడుచుకోవాలని, చట్ట విరుద్ధంగా ప్రవర్తించినవారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.వినాయక నిమజ్జనం శాంతియుతంగా, సామరస్యంగా జరపడానికి ప్రజలు పూర్తి స్థాయిలో అధికారులకు సహకరించాలని అందరూ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ శ్రీధర్ శీను అసిస్టెంట్ జానకి రామ్ రెడ్డి,పలు గ్రామాల కార్యదర్శిలు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం, సెప్టెంబరు 13 (ప్రభ న్యూస్): జిల్లా ఎస్పీ ఎన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్, అదేశాల ప్రకారం మునగాల సర్కిల్ లోని నడి గూడెం పోలీస్ స్టేషన్ లో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ రెడ్డి హాజరై మాట్లాడుతూ త్రాగునీటి లో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు.- సాగర్ కెనాల్ లో నిమర్జనం చేయొద్దు.- సాగర్ లెఫ్ట్ కెనాల్ వద్ద నిమ్మర్జనం చేయొద్దు అని ఫ్లెక్సి లు పెట్టటం జరిగింది.- స్థానికంగా ఉన్న చెరువులు, కుంట లలో నివర్జనం చేసుకోవాలి.- ప్రమాదాలకు దూరంగా ఉండాలి.జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నాము.త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమర్జనం చేయవద్దు, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమర్జనం చేయవద్దు అని సి ఐ కోరారు. గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే పిఓపి, రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హని కలిగే అవకాశం ఉన్నది అన్నారు. గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చెరువులు, కుంటలలో నిమర్జనం చేసుకోవాలి అని కోరారు. నిమర్జనం కోసం వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైనది అని అన్నారు. నిమర్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దు, డీజే లు ఉపయోగించవద్దు, బాణాసంచా కాల్చవద్దు అని అని గుర్తించండి.-సైబర్ మోసాల బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలి.- ఫోన్ లో బ్యాంక్ వివరాలు అడిగితే సైబర్ మోసగాళ్లు - -లోన్ యాప్ ల నుండి రుణాలు తీసుకోవద్దు.- -ఉచితాలు, బహుమతులు ఆశ చూపి ప్రాసెసింగ్ ఫీజు కట్టాలి అంటారు.- -బ్యాంక్ అకౌంట్ అప్డేట్ చేయాలి ఆధార్, ఓటిపి పిన్ను చెప్పండి అంటారు.- -హాస్పటల్ లో ఉన్నాను అత్యవసరంగా డబ్బు కావాలి అని మీ ఫ్రెండ్ ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ నుండి మీ ఫ్రెండ్ లాగా మెసేజ్ పెడతారు.- తక్కువ ధరకు వాహనాలు ఉన్నాయి అని ఫోన్ కు సందేశాలు పంపుతారు.ఇవి అన్నీ సైబర్ నేరగాళ్ల మోసపూరిత ఎత్తుగడలు అని గుర్తించండి ,1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయండి. సీఐ కోరారు.ఈ కార్య క్రమంలో ,నడి గూడెం ఎం,ఆర్ .వొ సరిత,. ఎం.పి డి వో. హెచ్ది ఇమామ్ , విద్యుత్తు శాఖ ఏఈ ఎస్ కే సైదా నడి గూడెం మండల కేంద్రంలో వివిధ రకాల మత పెద్దలు, రాజకీయ నాయకులు, కుల పెద్దలు, శాంతి కమిటీ పెద్దలు. గణేష్ మండపం నిర్వా కులు, వి వి ద రకలమీడియా మిత్రులు పాల్గొనటం జరిగింది.

ఆంధ్రప్రభ కథనానికి స్పందన

- రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశం
- షోకాబ్ నోటీసులు జారీచేసిన ఎంపీడీవో

ఆంధ్రప్రభ
రైస్ మిల్లులపై చర్యలు తీసుకోవాలి

ఆంధ్రప్రభలో ప్రచురితమైన కథనం

అనంతగిరి, సెప్టెంబర్ 13 (ప్రభ న్యూస్) : ఆంధ్రప్రభ కథనానికి స్పందన లభించింది. గురువారం బొజ్జగూడెం తండా సమీపంలో గల రైస్ మిల్లుల నుండి వ్యర్థాలను రోడ్లపైకి వదలడంతో స్థానికులు అనారోగ్యం పాలవుతున్నారని, రైతు మిల్లులపై చర్యలు తీసుకోవాలనే కథనంపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ స్పందించారు. రైస్ మిల్లుల ద్వారా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించాలని, ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిసిన మిల్లుల యజమానులపై చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోషేక్ సుష్మా కు ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు గ్రామాలు పర్యటించిన ఎంపీడీవో సుష్మ రైస్ మిల్లు నుండి వెలువడుతున్న వ్యర్థాలను దుమ్ము, దూళిని పరిశీలించి రైస్ మిల్లు యాజమానులకు షోకబ్ నోటీసులు అందజేశారు.మిల్లుల నుండి వ్యర్ధాలను రోడ్లపై, డ్రైనేజీ కాలువలో చేరకుండా నీళ్లు కలుషితం అవ్వకుండా చర్యలు తీసుకోనున్నట్లు ఆమె తెలిపారు.ఈ సందర్భంగా బొజ్జగూడెం తండావాసులు తమ సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం దిశగా సహకరించిన ఆంధ్రప్రభ దినపత్రికకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

డిమాండ్ నోటీస్

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్ 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3(1)తో చదువుకొనే సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద, సదరు రూల్స్ యొక్క రూల్ 3 తో చదువుకొనే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ (ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్) (ఇంతకు ముందు ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పిలువబడేది) యొక్క అధీకృత అధికారి డిమాండ్ నోటీసులు జారీ చేసి వారికి జారీచేయబడిన సంబంధిత డిమాండ్ నోటీస్(ల)లో సూచించిన మొత్తాన్ని తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత(ల)ను కోరినారు. పై దానితో సంబంధించి ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి 60 రోజుల లోపల చెల్లించు తేదీ వరకు డిమాండ్ నోటీస్ యొక్క తేదీ (ల) నుండి తదుపరి వడ్డీతో కలిపి ఈ దిగువ సూచించిన మొత్తాలను తిరిగి చెల్లించవలసినదిగా రుణగ్రహీత (ల)కు తిరిగి ఒకసారి ఇందుమూలంగా తెలియజేయడమైనది. రుణగ్రహీత(ల) యొక్క వివరాలు, డిమాండ్ నోటీస్ తేదీ నాటికి బకాయి మొత్తం మరియు రుణ మొత్తం యొక్క తిరిగి చెల్లింపు కొరకు ఆఫర్ చేసిన హామీ ఈ దిగువ వివరించబడినది.

రుణగ్రహీత(ల)/ గ్యారంటార్(ల)పేరు	డిమాండ్ నోటీస్ తేది మరియు మొత్తం	హామీ గల ఆస్తి యొక్క వివరం (స్థిరాస్తి)
శ్రీ మోహనచారి పాలోజు శ్రీమతి పావని, లక్ష్మిగణపతి ఉడ్, ఫర్నీచర్ వర్క్స్ (ప్రాస్పెక్ట్ నెం.ఐఎల్ 10381039)	11/09/2024 రూ.9,25,849/- (తొమ్మిది లక్షల ఇరవై ఐదు వేల ఎనిమిది వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే)	దిగువ ఆస్తి యావత్తూ : ఇంటి నెం.6-78 (పశ్చిమభాగం, అసెస్మెంట్ నెం.583, దాసిరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ, రెడ్ల రేపాక రెవెన్యూ గ్రామం, వలిగొండ మండలం, యాదాద్రి భువనగిరి జిల్లా, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామన్నపేట, రిజిస్ట్రేషన్ జిల్లా నల్లగొండ, తెలంగాణ - 508225. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: భూమి-ఏరియా, కార్పెట్-ఏరియా, నిర్మిత-ఏరియా, ఆస్తి ఏరియా: 833.00, 200.00, 674.00. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: బండారు లింగస్వామి యొక్క ఖాళీ స్థలం, తూర్పు: పి.ప్రకాష్ యొక్క ఇల్లు, పడమర: రోడ్డు
శ్రీమతి మౌనిక యడవల్లి శ్రీ నాగరాజు యడవల్లి (ప్రాస్పెక్ట్ నెం.974670)	10/09/2024 రూ.4,01,866/- (నాలుగు లక్షల ఒక వెయ్యి ఎనిమిది వందల అరవై ఆరు రూపాయలు మాత్రమే)	దిగువ ఆస్తి యావత్తూ : నెం.10-45 కలిగిన ఇల్లు, నెమ్మికల్, ఆత్మకూర్ (ఎస్) సూర్యాపేట తెలంగాణ -508212, ఇండియా. ఏరియా విస్తీర్ణం (చ.అ.లలో): ఆస్తి రకం: భూమి-ఏరియా, ప్లింత్-ఏరియా, ఆస్తి ఏరియా: 2196.00, 132.81 సరిహద్దులు: ఉత్తరం: 25 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: యడవల్లి యల్లయ్య యొక్క ఇల్లు, తూర్పు: తూళ్ళ రాములు యొక్క ఇల్లు, పడమర: తూళ్ళ రాజేష్ యొక్క ఇల్లు.

పైన తెల్పిన విధంగా ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ నకు సదరు రుణగ్రహీతలు చెల్లించడంలో ఒకవేళ విఫలమైనయెడల రుణగ్రహీతల యొక్క పూర్తి రిస్క్, ఖర్చులు మరియు పరిణామాల వద్ద సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించు రూల్స్ క్రింద పైన తెల్పిన హామీగల ఆస్తులపై ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ తగు చర్యలు తీసుకొనును. తదుపరి వివరాల కొరకు శాఖ కార్యాలయం: డి.నెం.5-9-22/బి/501, 5వ అంతస్తు, మై హోం సర్వోదయ ప్లాజా, సెక్రటేరియట్ రోడ్డు, హైదరాబాద్-500004 వద్ద అధీకృత అధికారిని లేదా కార్పొరేట్ కార్యాలయం: ఐఐఎఫ్ఎల్ టవర్, ప్లాట్ నెం.98, ఉద్యోగ్ విహార్, ఫేజ్-IV, గుర్గాం, హర్యానా వద్ద దయచేసి సంప్రదించవచ్చును.

ప్రదేశం: నల్లగొండ, తేది: 14-09-2024 సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోం ఫైనాన్స్ లిమిటెడ్ కొరకు

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికీ వారిచే సర్దుబాటు చేయబడ లేదు రుణగ్రహీతలందరికీ ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలుపొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా 25.09.2024న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీత లతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
జూబ్లీహిల్స్	103942511285	ఫర్హత్ సుల్తానా	తండ్రి మహ్మద్ హఫీజుద్దీన్	4-4-18, ఇస్లాంపుర, నల్లగొండ, తెలంగాణ - 508001	26/04/2024	126331.23

వేలం తేది : 25.09.2024న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్